

## పంచవన్నెల నది

ఒంపుసొంపులన్నీ నదికే సొంతమేమో అనిపిస్తుంది దాని ప్రవాహాన్ని చూస్తుంటే. ఇక, ఆ నది హరివిల్లు వన్నెలను అలుముకుంటే, చూసే కళ్లకు పండగే! అదెలా సాధ్యం అనుకోనక్కర్లేదు.. కొలంబియా దేశంలో ఉన్న 'కేనో క్రిస్టేల్' నదికి వెళ్తే ఈ చిత్రాన్ని కళ్లారా చూడొచ్చు. దీన్ని 'రివర్ ఆఫ్ ఫైవ్ కలర్స్', 'లిక్విడ్ రెయిన్ బో' లాంటి పేర్లతో పిలుస్తారు. ఈ నది అడుగు భాగంలో ఉండే రాళ్ల మీద మ్యాకరేనియా క్లావిగెరా అని పిలిచే ప్రత్యేక రకం మొక్కలు పెరుగుతాయి. గులాబీ, నారింజ, ఎరుపు, పసుపులాంటి విభిన్న రంగుల్లో ఉంటాయివి. నదీ ప్రవాహం తగ్గినప్పుడు స్వచ్ఛమైన అక్కడి నీటి మీద సూర్యకాంతి ప్రతిఫలించే వేళ రంగుల్ని వెదజల్లుతూ ఇలా అద్భుతాన్ని ఆవిష్కరిస్తాయి. ఈ వింతను చూసేందుకు ప్రపంచవ్యాప్తంగా పర్యాటకులు వస్తారని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు కదూ!

